క్లుప్తంగా

వీఆర్ఓల సంఘం అధ్యక్షుడిగా ఆనందరావు

చీపురుపల్లి: మండల వీఆర్ఓల సంఘం ఎన్నిక మండల కేంద్రంలో గురువారం ఏకగ్రీవంగా జరిగింది. సంఘం అధ్యక్షుడిగా జి.ములగాం వీఆర్ఓ దుప్పాడ ఆనందరావు, ఉపాధ్యక్షుడిగా పి.కె.పాలవలస వీఆర్ఓ రాంబాబు, కోశాధికారిగా పేరిపి వీఆర్ఓ సలీమా, కార్యదర్శిగా పెదనడిపల్లి వీఆర్ఓ జగన్నాథరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని స్థానిక తహసీల్దార్ ఎస్.రాజారావు, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌తో పాటు కార్యాలయ సిబ్బంది అభినందించారు.

చీపురుపల్లిలో ఐసీఐసీఐ బ్రాంచ్ ప్రారంభం

చీపురుపల్లి: పట్టణంలో ఐసీఐసీఐ బ్యాంకు బ్రాంచ్ కార్యాలయాన్ని రాధికా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మానవేంద్ర మోర్ గురువారం ప్రారంభించారు. చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో తొలిసారిగా చీపురుపల్లిలో ఏర్పాటు చేసిన ఐసీఐసీఐ బ్యాంకు బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు బ్యాంకు ప్రతినిధి తెలిపారు. బ్యాంకులో లాకర్, ఏటీఎం సౌకర్యాలు ఉన్నాయని, ఖాతాదారులకు విస్తృత సేవలు అందించనున్నట్లు చెప్పారు.ఉద్యోగులు ట్యాబ్లెట్ డివైజ్ ద్వారా ఖాతాదారుడు ఉన్న చోటే దాదాపు 100 సర్వీసులు అందిస్తారని పేర్కొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


షిర్డీసాయిబాబాను దర్శించుకుంటున్న భక్తులు

గుర్ల: గూడెం గ్రామంలో గణపతి దత్తసాయి ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. షిర్డీసాయి బాబాకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. షిర్డీసాయిని మండ ల నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, వరదా ఈశ్వరరావు, తోట తిరుపతిరావు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన చిన్నారుల కోలాటం ఆకట్టుకుం ది. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు.

బీసీజీ వ్యాక్సినేషన్‌పై ఆరా


పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

బొండపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంతమంది వయోజనులు,వృద్ధులకు బీసీజీ(బాసిల్లస్ కాల్మెట్- గ్వెరిన్) వ్యాక్సిన్ వేశారని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి(డీఎంహెచ్ఓ) ఎస్.భాస్కరరావు వైద్య సిబ్బందిని ఆరా తీశారు. స్థానిక పీహెచ్‌సీతో పాటు,గొట్లాం ఆరోగ్య ఉప కేంద్రంలో గురువారం ఆయన తనిఖీలు చేశారు. రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీ వైద్యసేవలు పొందుతున్న ప్రతీ ఒక్కరి వివరాలను ఐడీ నంబర్లతో ఆన్‌లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. గొట్లాంలోని హెల్త్ వెల్‌నెస్ కేంద్రానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసి.. స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులతో మాట్లాడి రోడ్డు వేయించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అంతా గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఆయన వెంట వైద్యాధికారులు ఎల్.సత్యనారాయణ,జి.సవీంర,హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.ఏ.బాషా,హెల్త్ అసిస్టెంట్ బి.విశ్వేశ్వరరావు ఉన్నారు.

భవిత కేంద్రం సందర్శన


భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలను పరిశీలిస్తున్న న్యాయవాదులు

గజపతినగరం: స్థానిక భవిత కేంద్రాన్ని గజపతినగరం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి ఆదేశాల మేరకు బార్ అసోసియేషన్ ప్రతిని ధులు గురువారం సందర్శించారు. కేంద్రంలో ఐఈఆర్టీలు శ్రీనివాసరావు,సత్యనారాయణతో బార్ అసోసియేషన్ సెక్రటరీ పొట్నూరు శ్రీను, న్యాయవాదులు మాట్లాడుతూ కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు, క్రమం తప్పకుం డా ఫిజియోథెరపీ సేవలు అందేలా చూడాలని కోరా రు. ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం వివిధ పరికరాలు అందించాల్సి ఉందని, అవన్నీ అందుతున్నాయా లేదా,పిల్లలకు రావాల్సిన బకాయిలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పరికరాలు, ఇతర సదుపాయాలు అందుతున్నాయని సిబ్బంది న్యాయవాదులకు వివరించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాపాక సాయి, న్యాయవాదులు కొల్లూరు సాయిశేఖర్, గెద్దాడ సూర్యనారాయణ, ఆదినారాయణ, శీర వాసు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మేం చెప్పిన వారినే ప్రకటించండి

- ఎస్ఎంసీ ఎన్నికల్లో ఉపాధ్యాయులపై టీడీపీ నేతలు ఒత్తిడి
- కోరం లేక పలు పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా
- పలు గ్రామాల్లో తోపులాటలు, ఘర్షణలు


గుర్ల: పెద్దబంటుపల్లి హైస్కూల్‌లో ఘర్షణ పడుతున్న ఇరువర్గాలు

చీపురుపల్లి: 'మా పార్టీ అధికారంలో ఉంది... మేము ఇచ్చిన పేర్లనే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్, వైస్ చైర్మన్లుగా ప్రకటించండి' అం టూ టీడీపీ నేతలు మండలంలోని పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చారు. మండంలోని 67 పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, మెంబర్ల ఎన్నికలను గురువారం నిర్వహించారు.అత్యధిక పాఠశాలల్లో టీడీపీ నేతలు చెప్పిన విధంగానే ఎన్నికలు జరిగాయి. 67 పాఠశాలలు ఉండగా అందులో 50 పాఠశాలల్లో ఎన్నికలు ఏకగ్రీవంగా కాగా..మరో పన్నెండు పాఠశాలల్లో చేతులెత్తి చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లను ఎన్నుకున్నారు. చీపురుపల్లి బాలుర ఉన్నత, బాలికోన్నత పాఠశాలలతో పాటు మండలంలోని రామలింగాపురం ప్రాథమి కోన్నత పాఠశాల, ఆర్టివలస, గుణిదాం పాఠ శాలల్లో కోరం లేక ఎన్నికలు వాయిదా పడినట్లు ఎంఈఓ ఎం.బూసినాయుడు ప్రకటించారు. రామలింగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడు తర గతుల వరకు కోరం సరిపోయినప్పటికీ ఎనిమిదో తరగతిలో కోరం చాలక ఎన్నిక వాయిదా వేశారు. చీపురుపల్లి బాలుర,బాలికోన్నత పాఠశాలల్లో టీడీపీ నేతలు తాము ఇచ్చిన పేర్లను ప్రకటించాలని హెచ్ఎంలపై ఒత్తిడి తీసుకొచ్చారు. దీనికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు అడ్డుతగిలి, ఎన్నికలు జరిపించా లని నిబంధన ప్రకారం ఓట్లు వస్తే వారే ఎన్నికవుతారని, అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా పేర్లు ప్రకటిస్తే ఊరుకునేది లేదని ఎదురుతిరగ డంతో ఎన్నిక వాయిదా వేశారు.

హెచ్ఎంపై ఒత్తిడితో వాయిదా...

గుర్ల: మండలంలోని పాలవలస హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన ఎస్ఎంసీ ఎన్నికలు హెచ్ఎం సుందరమ్మ వాయిదా వేశారు.విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనప్ప టికీ టీడీపీ నియోజకవర్గస్థాయి నేతల ఒత్తిళ్ల కారణంగా ఎన్నిక వాయిదా వేశారని సమాచారం. కమిటీలో 24 మంది సభ్యులకు గాను 4,5,6, 8 తరగతులకు సంబంధించి 15మంది సభ్యులను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు. 7,9,10 తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నప్పటికీ కోరం లేదని, ఎవరినీ సంప్రదించకుండా ఎన్నిక వాయిదా వేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల పాఠశాలలో ఉన్నట్లు మధ్యాహ్నం 12గంటలకు హాజరు తీసుకున్నప్పటికీ ఎన్నికల నిర్వహించడానికి మాత్రం హెచ్ఎం సహకరించలేదని ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు ఆరోపిస్తున్నారు. ఎన్నిక అకారణంగా వాయిదా వేసిన సమా చారాన్ని డీఈఓ ప్రేమ్ కుమార్‌కు ఫోన్‌లో ప్రజాప్రతినిధులు తెలియజేయడంతో హెచ్ఎంకు మెమో జారీ చేస్తామని డీఈఓ తెలిపారు. పెద్దబంటుపల్లి హైస్కూల్‌లో టీడీపీ, వైఎస్సార్‌సీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరగడంతో ఎన్నిక వాయిదా పడింది. మండలంలో 66 పాఠశాలలు ఉండగా 61 చోట్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పాలవలస, పెద్దబంటుపల్లి, కలవచర్ల హైస్కూళ్లలో, గూడెం, పకీరు కిట్టాలి ప్రాథమిక పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయని ఎంఈఓ ఎస్.భానుప్రకాష్ తెలిపారు.


గుర్ల: పాలవలస హైస్కూల్‌లో ఎన్నిక వాయిదా వేసిన హెచ్ఎం సుందరమ్మపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీపీ పొట్నూరు ప్రమీల, సన్యాసినాయుడు


చీపురుపల్లిరూరల్(గరివిడి): అర్తమూరులో ఎన్నిక విషయంలో వివాదం తలెత్తడంతో పాఠశాల ప్రాంగణంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు

మూడు పాఠశాలల్లో ఘర్షణతో ఎన్నికల వాయిదా

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలో మూడు పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. మండలంలోని 62 పాఠశాలలకు 59 చోట్ల ఎన్నికలు జరిగాయి. అర్తమూరు, వెదుల్లవలస, కందిపేట గ్రామాల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. అర్తమూరు పాఠశాలలో ఎన్నికల నిర్వహణకు కోరం ఉన్నప్పటికీ టీడీపీ నాయకుల ప్రణాళిక ప్రకారం ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈక్రమంలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వెదుళ్లవలస,కందిపేట గ్రామాల్లోనూ ఇదే విధంగా ఎన్నికలు వాయిదా పడ్డాయి.

అయిదు పాఠశాలల్లో నిలిచిన ఎన్నికలు

మెరకముడిదాం: మండలంలోని ఎస్ఎంసీ ఎన్నికలు గురువారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. 73 స్కూళ్లకు 55 చోట్ల ఎన్నికలు ఏకగ్రీవమయ్యారు. 13 పాఠశాల ల్లో చేతులెత్తే విధానంలో చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకున్నారు. 5 పాఠశాలల్లో కోరం లేక ఎన్నిక నిలిచిపోయింది. పలువురు మండల అధికారులు ఎన్నికలను పర్యవేక్షించారు.

పెంట శ్రీరాంపురంలో డైరెక్టర్ల ఆందోళన

గంట్యాడ: మండలంలోని పెంటశ్రీరాం గ్రామ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ ఎన్నికను అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ఉపాధ్యాయులు , అధికారులు వాయిదా వేశారని ఎన్నికైన డైరక్టర్లు ఆందోళనకు దిగారు. చైర్మన్ ఎన్నికకు మెజార్టీ ఉన్నప్పటికీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రాపకం కోసం అధికారులు ఎన్నికను వాయిదా వేశారని ఆరోపించారు. చైర్మన్ ఎన్నికకు డైరెక్టర్లు సహకరించకపోవడం వల్ల వాయిదా వేస్తున్నట్లు ఎంఈఓ విజయకుమారి ప్రకటించారు. వాస్తవ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు. మండలంలోని మిగతా 59 పాఠశాలల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

ఎస్.కోట, గజపతినగరం నియోజకవర్గాల్లో ప్రశాంతం


శృంగవరపుకోట: ధర్మవరం హైస్కూల్‌లో చేతులలెత్తి ఎస్ఎంసీ చైర్మన్‌ను ఎన్నుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

- **శృంగవరపుకోట:** మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. 47ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 9 ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎంల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లను తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
- **కొత్తవలస:** మండలంలోని 67 పాఠశాలల్లో గురువారం ఎన్నికలు నిర్వహించారు. 22 పాఠశాలల్లో ఏకగ్రీవం కాగా, 45 పాఠశాలల్లో చేతులెత్తే విధానంలో చైర్మన్,వైస్ చైర్మన్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు.
- **లక్కవరపుకోట:** మండలంలోని 52 పాఠశాలల్లో గురువారం ఎన్నికలు నిర్వహించారు. 40 పాఠశాలల్లో ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మిగిలిన 12 పాఠశాలల్లో ఎన్నిక నిర్వహించారు.
- **జామి:** మండలంలోని 51 పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించారు. 37 చోట్ల కమిటీ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైంది. 14 పాఠశాలల్లో పోటీ జరిగింది.
- **దత్తిరాజేరు:** మండలంలోని 67 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ వెంకటరావు తెలిపారు. చినకాద, ఎం.లింగాలవలస, చినకాద కాలనీ, పాచలవలస ప్రాథమిక పాఠశాలలు, వంగర,పెదకాద ప్రాథమికోన్నత పాఠశాలల్లో కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయి.
- **గజపతినగరం:** మండలంలో 55 పాఠశాలలకు 53 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ విమలమ్మ తెలిపారు. కెంగువ ప్రాథమికోన్నత పాఠశాల, రామన్నపేట ప్రాథమిక పాఠశాలల్లో కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయి.
- **బొండపల్లి:** మండలంలోని 43 ప్రాథమిక, 8 ఉన్నత, 3 ప్రాథమికోన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓలు తెలిపారు.
- **వేపాడ:** మండలంలోని 50 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు గురువారం నిర్వహించారు. బక్కునాయుడుపేట మోడల్ స్కూల్‌లో డైరెక్టర్ల ఎన్నిక నిర్దేశిత సమయానికే పూర్తయినప్పటికీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో జాప్యం జరిగింది. మధ్యాహ్నం 3:30 గంటల తర్వాత డైరెక్టర్లంతా కొలిక్కిరావటంతో ఎన్నిక సజావుగా ముగిసింది. వావిలపాడులో సమస్య తలెత్తడంతో తహసీల్దారు సన్యాసినాయుడు పాఠశాలకు చేరుకుని సర్దిచెప్పడంతో ఎన్నిక పూర్తయ్యింది.


గంట్యాడ: పెంట శ్రీరాంపురం హైస్కూల్ వద్ద ఆందోళన చేస్తున్న ఎస్ఎంసీ డైరక్టర్లు


లక్కవరపుకోట: జ్యోతిరావుపూలే గురుకుల బాలికల పాఠశాలలో కమిటీ సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌పాత్రో


కొత్తవలస: కొత్తవలస హైస్కూల్‌లో చైర్మన్,వైస్ చైర్మన్‌తో ప్రమాణస్వీకారం చేయిస్తున్న హెచ్ఎం ఈశ్వరరావు


కొత్తవలస: కేజీబీవీలో కమిటీ సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి


జామి: భీమసింగిలో కమిటీ సభ్యులను అభినందిస్తున్న స్థానిక పెద్దలు


బొండపల్లి: కనిమెరకలో ఎన్నికలను పర్యవేక్షిస్తున్న మండల ప్రత్యేక అధికారి దుర్గా ప్రసాద్


గజపతినగరం: పురిటిపెంట బాలికోన్నత పాఠశాలలో కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఉపాధ్యాయులు


వేపాడ: గురుకుల పాఠశాలలో ఎన్నికైన ఎస్ఎంసీ చైర్‌పర్సన్‌తో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు సిబ్బంది


మెరకముడిదాం: ఎం.గదబవలసలో కమిటీ సభ్యులతో ఎంఈఓ చంద్రశేఖర్


దత్తిరాజేరు: దత్తిరాజేరు ఉన్నత పాఠశాల చైర్మన్ సాకేటి మంగను అభినందిస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బొండపల్లి: మండలంలోని గరుడుబిల్లి ఫీడర్ పరిధి గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈఈ ఆర్.శంక రరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్లకు ఆనుకుని ఉన్న చెట్లకొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్న నేపథ్యంలో గరుడుబిల్లి, వేంద్రాం, ఒంపల్లి, కొండకిం డాం గ్రామాలకు విద్యుత్‌సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్.కోట సబ్‌డివిజన్ పరిధిలో..

శృంగవరపుకోట: విద్యుత్ ఫీడర్‌లలో మెయింటెనెన్స్ పనుల నిమిత్తం ఎస్.కోట సబ్‌డివిజన్ పరిధిలోని కొత్తవలస, లక్కవరపుకోట, వేపాడ, జామి,ఎస్.కోట మండలాల్లో శుక్రవారం కొన్ని ప్రాంతాలకు ఉద యం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని వినియోగదా రు లు సహకరించాలని విజయనగరం రూరల్ ఆపరేషన్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీర్ జి.సురేష్‌బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తవలస మండలంలో రామలింగాపురం సబ్‌స్టేషన్ పరిధిలో చీడివలస, ఎర్రవానిపాలెం, సుందరయ్యపేట, రామలింగాపురం, దేవాడ, మసివానిపాలెం, వియ్యంపేట, కె.టి.వి.పాలెం, ముసిరాం, లంకవానిపాలెం, కల్లేపల్లి, లచ్చంపేట గ్రామాలకు, అర్థాన్నపాలెం ఫీడర్ పరిధిలో పాత కొత్తవలస, ఆర్టీసీకాంప్లెక్స్, రైల్వేస్టేషన్‌రోడ్, రాజీవ్‌నగర్, గాయత్రీనగర్, తుమ్మికాపల్లి, ఎస్.కోట రోడ్, హైస్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు. జామి మండలంలోని జె.డి.వలస ఫీడర్‌లో జె.డి.వలస, లొట్లపల్లి, అలమండ, గొడికొమ్ము, ఆర్.బి.పురం, కిర్ల, మెరక, కొత్తూరు, ఎల్.కోట మండలంలోని ముసిరాం ఫీడర్‌లో కల్లేపల్లి, లచ్చంపేట, కుద్దువలస, పోతంపేట,భూమిరెడ్డిపాలెం గ్రామాలకు, ఎస్.కోట పట్టణంలో ఎస్సీకాలనీ, ప్రకాశం మార్కెట్, మునసబువీధి, గౌరీశంకర్ కాలనీ, వన్‌వే ట్రాఫిక్, కొటానవీధి, అలంకార్ ఏరియా, మొండివీధి,పెద్దవీధి ప్రాంతాలకు, వేపాడ మండలంలో జాకేరు, వావిలపాడు గ్రామాల్లో పారిశ్రామిక ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నాగళ్లవలస సబ్ స్టేషన్ పరిధిలో..

గుర్ల: మండలంలోని నాగళ్లవలస విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ట్లు విద్యుత్‌శాఖ ఈఈ పూడి హరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మ తులు చేపట్టనున్న నేపథ్యంలో నాగళ్లవలస, చిన్ననాగళ్లవలస, గొలగాం, తాటిపూడి, జమ్ము, జమ్ముపేట, సదానందపురం, వల్లాపురం, దమరసింగి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని , వినియోగదారులు సహకరించాలని కోరారు.

కోమటిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో...

దత్తిరాజేరు: కోమటిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఆదిత్య గురువారం తెలిపారు. విద్యుత్‌లైన్లకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులతో పాటు మర మ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. చెరుకుపల్లి, వి.కృష్ణాపురం, పాచలవలస, పి.లింగాలవలస, పాపయ్యవలస, విజయరాంపురం, చింతలవలస, రామచంద్రాపురం, షికారుగంజి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

చల్లపేట ఫీడర్ పరిధిలో..

గజపతినగరం: చల్లపేట ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏడీఈ శివకుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దావాలపేట, బూడిపేట, గంగచోళ్ల పెంట, పత్రువాడ, కొనిశ, కొత్తబగ్గాం, చిట్టాయవలస, సాలిపేట, మెంటాడ, మర్రివలస, పాతబగ్గాం, బంగారమ్మపేట, భూదేవిపేట గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

గంట్యాడ మండల వ్యాప్తంగా..

గంట్యాడ: మండలంలోని అన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఈఈ పూడి హరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌లైన్ల మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కృత్రిమ అవయవాల పంపిణీకి కొలతల సేకరణ


కృత్రిమ అవయవాల కోసం దివ్యాంగుల కొలతలను సేకరిస్తున్న గురుదేవ ట్రస్టు సిబ్బంది

కొత్తవలస: మంగళపాలెం గ్రామంలోని గురుదేవ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేతన్ ఫౌండేషన్ సహకారంతో 50 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించేందుకు గురువారం కొలతలను సేకరించారు. చేతన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి సీతారామయ్య మాట్లాడుతూ దివ్యాంగులకు గురుదేవ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయమ న్నారు. 50మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, చేతులు అందించేందుకు కొలతలు తీసుకున్నామని, వీటి తయారీకి అయ్యే ఖర్చును తాము భరిస్తామని చెప్పారు. గురుదేవ ట్రస్టు చైర్మన్,వైస్ చైర్మన్‌లు రాపర్తి జగదీష్‌బు, డాక్టర్ ఫణేంద్ర, చేతన్ ఫౌండేషన్ ప్రతినిధులు షేక్ రషీద్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ


మోడల్ స్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు సూచనలు చేస్తున్న డీఈఓ ప్రేమ్‌కుమార్

వేపాడ: చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డీఈఓ ప్రేమ్‌కుమార్ సూచించారు. ఎస్ఎం సీ ఎన్నికల్లో భాగంగా వేపాడ ఉన్నత పాఠశాల, బక్కునాయుడుపేట మోడల్ స్కూల్, కేజీబీవీని గురువారం ఆయన సందర్శిం చారు. మోడల్ స్కూల్‌లో పదోతరగతి విద్యా ర్థులకు పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి, వారి విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. వారికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈఓలు జగదీశ్వరరావు, బాలభాస్కరరావు ఉన్నారు.

నైతిక విలువలు అలవర్చుకోవాలి

- జూనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి వాణి

శృంగవరపుకోట: విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని, ఆత్మవిశ్వాసమే ఆలంబనగా ఎదగాలని స్థానిక మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్‌జడ్జి కుమారి సబ్బవరపు వాణి సూచించారు. పట్టణంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో మండల న్యాయ సేవా సంస్థ నేతృత్వంలో గురువా రం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియో గంతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు బానిసగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని చెప్పారు. కాలపరిమితి దాటిన మందులు, ఔషధాలు కూడా డ్రగ్స్ కిందికే వస్తాయన్నారు. మితిమీరిన మందు వాడిన వారిని డ్రగ్ అడిక్ట్స్ అంటారని, విద్యార్థులు చెడు స్నేహాల వల్ల మాదకద్రవ్యాలకు అలవాటు పడి బానిసవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక ప్రయోజనాల కోసం మాదక ద్రవ్యాల అమ్మకం, రవాణాకు పాల్పడితే కేసులు నమోదు చేస్తారని, బెయిల్ కూడా దక్కే అవకాశం కూడా లేదన్నారు. మాదవ ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరిదేముడు, కార్యదర్శి బి.సత్యనారాయణ, ఏజీపీ అల్లు సత్యాజీ, న్యాయవాదులు వారాది ఈశ్వరరావు, ఆర్.సత్యనారాయణ, బి.రామారావు, టి.వి.రమణ, బి.రామకృష్ణ, బి.వెంకటరావు, పి.సంతోషి, ప్రిన్సిపాల్ చింతాడ సునీల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి


వేపాడ: చామలాపల్లిలో కాలువను పరిశీలిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, అధికారులు

వేపాడ: తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని చామలాపల్లి గ్రామస్తులు అధికారులను కోరారు. మండల నోడల్ అధికారి పి.ఎస్.వి. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చామలా పల్లిలో గురువారం గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పర్యటించిన అధికారుల దృష్టికి స్థానికులు పలు సమస్యలు తీసుకువచ్చారు. ఎస్సీ కాలనీ శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలో కాలువపై పలకలు వేయించాలని కాలనీ వాసులు కోరారు. నోడల్ అధికారి స్పందించి ఎంపీపీ సత్యవంతుడు, గ్రామసర్పంచ్‌తో మాట్లాడి, మండల పరిషత్, పంచాయతీ నిధులతో కాలువపై పలకలు ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి ఎంపీపీ సానుకూలంగా స్పందించారు. అలాగే పోతుబంది గిరిజన గ్రామానికి గ్రావెల్ రోడ్డు వేయాలని, 15 ఏళ్ల క్రితంఇచ్చిన పోడుభూములకు డీపట్టాలు ఇచ్చారని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో ప్రభుత్వ రాయితీలు, పెట్టుబడి సహాయం పొందలేక పోతున్నామని అధికారులకు గిరిజనులు వివరించారు. భూముల ఆన్‌లైన్ విషయం తహసీల్దార్‌తో మాట్లాడి పరిష్కరిస్తామని నోడల్ అధికారి వారికి హామీ ఇచ్చారు. గ్రామంలో అంగన్‌వాడికేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను అధికారులు పరిశీలించారు. ఎంపీడీఓ నిర్మల, ఎంఈఓ బాలభాస్కరరావు, సర్పంచ్ కోలా సతీష్, ఉపాధి, వెలుగు, ఆర్‌డబ్ల్యూఎస్, ఉపాధి, ఐసీడీఎస్, విద్యుత్ తదితర శాఖాధికారుల అధికారులు పాల్గొన్నారు.


చీపురుపల్లి: పేరిపి పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజ్యలక్ష్మి

అధికారుల గ్రామసందర్శన

చీపురుపల్లి: పేరిపి గ్రామంలో మండల నోడల్ అధికారి, డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎం.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి తరగతి గదులు,మధ్యాహ్న భోజన పథకం వంటలను పరిశీలించారు. మధ్యా హ్న భోజన పథకం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ చేశారు.

కొత్తవలస, ఎల్.కోట మండలాల్లో..

కొత్తవలస/లక్కవరపుకోట: కొత్తవలస మండలంలోని దెందేరు గ్రామంలో, లక్కవరపుకోట మండలంలోని దాసుళ్లపాలెం గ్రామంలో గురువారం అధికారులు గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించారు. ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, ఆ మండ ల ప్రత్యేక అధికారి ప్రేమ్ కుమార్, ఆయా మండలాల తహసీల్దార్‌లు ప్రసాద్ రావు,నీలకంతరావు,ఎంపీడీఓలు రమణయ్య,రూపేష్ తదితరులు పాల్గొన్నారు.